

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 21-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8

# ఖరీఫ్‌పై ఎల్‌నినో దెబ్బ

- జాడ లేని వానలు
- 45 శాతం లోటు వర్షపాతం
- నాటేసింది 20 శాతమే
- పత్తి సాగుచేసినా...

ఆశలు అంతంతే

నల్గొండ, జులై 20

ఎల్‌నినో ఖరీఫ్ ఆశలను గల్లంతు చేస్తున్నది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వానా కాలం సాగు ముందుకు సాగడం లేదు. వరి, పత్తి సాగు చేసే పరిస్థితి కనిపించడం లేదు. 45 శాతం లోటు వర్షపాతంతో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. రాబోయే రోజుల్లో తాగునీటికి తీవ్ర సమస్య తప్పదనే ప్రమాద ఘంటికలు వినిపిస్తున్నాయి. కాలంపైనే భారం వేసి ఉన్న కొద్దిపాటి భూగర్భ జలాలతో నాట్లేసుకున్న పొలాలకు నీరందడం లేదు. పత్తి మొక్కలు వడలిపోతున్నాయి. కొద్దిరోజుల్లో వర్షం కురవకపోతే వాటిపై కూడా ఆశలు వదులుకోవలసిందే.. జిల్లాలో 3.50 లక్షలకు పైగా ఎకరాలలో వివిధ పంటలను సాగు చేస్తారని వ్యవసాయశాఖ అంచనా వేస్తే ఇప్పటి వరకు 95,391 ఎకరాల్లో వరి, పత్తి, పప్పుదినుసులు సాగు చేశారు. బావుల ఆధారంగా నార్లు పోసుకున్న వారు 54వేల ఎకరాల్లో నాటు వేశారు. 2,79,000 ఎకరాల్లో సాధారణంగా ప్రతి వర్షాకాలం వరి సాగు జరుగుతుంది.

మిగతా 5లో...

## గ్రామాల సమగ్ర అభివృద్ధికి
# పారిశుధ్య పరిరక్షణే పునాది

-ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం-సిరిపురంలో మురుగు నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం



రామన్నపేట జులై 20 (ప్రజా జ్యోతి): మండలంలోని సిరిపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన పారిశుధ్య వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యమని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఇటువంటి ఆధునిక మురుగు నీటి శుద్ధి కేంద్రాలు గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఎంతోఉపయోగపడతాయనిఆయన అభిప్రాయపడ్డారు.గ్రామాల్లో వ్యాధుల నివారణకు, ఆరోగ్యకరమైన వాతావరణానికి పారిశుధ్య నిర్వహణకీలకమని స్పష్టం చేశారు.

మిగతా 4లో...



## శోభనాద్రిపురం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శన..

రామన్నపేట జులై 20 ( ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, శోభనాద్రిపురం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గద్దం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐ ఐ సి టి) డైరెక్టర్, భారతదేశంలో సైన్స్ రంగంలో అత్యున్నత పురస్కారమైన శాంతి స్వరూప్ బట్నాగర్ అవార్డు గ్రహీత, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ దుంబాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను చదువుకున్న తరగతి గదులను సందర్శించి, "నేను ఈ తరగతి గదిలోనే చదువుకున్నాను. నా విద్యా ప్రయాణం ఈ పాఠశాల నుంచే ప్రారంభమైంది"

మిగతా 3లో...



## అందోల్ మైసమ్మ బోనాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

- ఆగస్టు 1 నుంచి 3 వరకు ఉత్సవాలు..

ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

2లో..

## వివరాలు నమోదు చేయించుకోవాలి



నడిగూడెం, జూలై 20, ప్రజా జ్యోతిః మండలం లో ఓటర్ల సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ ఇప్పటివరకు 88% పూర్తయినట్లు తహసిల్దార్ ఎల్. మంగ తెలిపారు. ఇంకా 12 శాతం మంది ఓటర్లు తమ వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. మండలంలో 29 పోలింగ్ బూత్ లు ఉన్నాయని ప్రతి బూత్ పరిధిలో బి ఎల్ వో లు అందుబాటులో ఉన్నందున వారి వద్దకు వెళ్లి ఫారాలను అందజేసి వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. ఓటర్లకు సమాచారం ఇస్తున్నప్పటికీ స్పందించడం లేదని లేని పక్షంలో ఓట్లు కోల్పోతారని అన్నారు. ఓటర్లు స్పందించి వెంటనే బిఎల్ఓ లను సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.

## ఈనెల 22న డెమో నిర్వహణ



నడిగూడెం, జులై 20, ప్రజా జ్యోతిఃజిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 3 హిందీ పోస్టులు ఖాళీగా ఉన్నందున తాత్కాలిక ప్రాతిపదికపై పనిచేసేందుకు అర్హులైన మహిళా, పురుష అభ్యర్థులు ఈనెల 22 న దరఖాస్తులు చేసుకొని డెమోకు హాజరు కావాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సూర్యాపేట జిల్లా డి. సి. ఓ. సిహెచ్. పద్మ తెలిపారు. డెమో నిర్వహించి ప్రతిభ కనబరిచిన అభ్యర్థులను కమిటీ ఎంపిక చేస్తుందని తెలిపారు. బాలికల పాఠశాలల్లో పనిచేసేందుకు మహిళ అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈనెల 22 న అర్హతలకు సంబంధించి సర్టిఫికెట్లను తీసుకొని నేరుగా ఉదయం 11 గంటలకు నిర్వహించే డెమోకు హాజరుకావాలని కోరారు. సంబంధిత సబ్జెక్టు లో పోస్ట్ గ్రాడ్యుయేషన్, హెచ్‌పిటి పూర్తిచేసి ఉండాలన్నారు. టెట్ ఉత్తీర్ణులైన వారు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. అదేవిధంగా బోధనలో అనుభవం ఉండాలన్నారు. దరఖాస్తులు ఇమాంపేట గురుకుల పాఠశాలలో అందజేయడంతో పాటు అక్కడే డెమో కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ముందుగా ఈనెల 21న డెమోలు నిర్వహిస్తామని ముందుగా ప్రకటించినప్పటికీ కొన్ని అనువార్య కారణాలవల్ల ఈనెల 22న డెమోలు నిర్వహిస్తున్నట్లు డిసిఓ తెలిపారు.

## ఎల్ నినో ముప్పును తిప్పికొడదాం

**- రైతాంగానికి ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి భరోసా**



హాలియా,జూలై20(ప్రజా జ్యోతి)ః వాతావరణ మార్పుల వల్ల తలెత్తే ఎల్ నినో కరువు ముప్పును ఎదుర్కొని, రైతాంగాన్ని అన్ని విధాలా కాపాడుకుందామని నాగార్జునసాగర్ఎమ్మెల్యేకుందూరుజైవీర్‌రెడ్డిపిలుపునిచ్చారు.సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఇన్చార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తమ్‌కుమార్ రెడ్డిలతో కలిసి నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కరువు పరిస్థితులకు రైతులు అధైర్యపడొద్దని,ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలపై రైతన్నలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వాడుకుంటూ ఆధునిక సాగు పద్ధతులను పాటించాలని సూచించారు. ప్రతి రైతుకు సాగునీరు,పెట్టుబడి సాయం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని, రైతాంగ సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతని ఆయన స్పష్టం చేశారు.

# ప్రతిభకు వెండి మెరుపు.. మండల టాపర్లకు ఘన సత్కారం

**-విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

భూదాన్ పోచంపల్లి, జూలై 20 (ప్రజాజ్యోతి): పురపాలక సంఘంలో త్రివేణి సాహితీ సంఘం--కల్పనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2024--25, 2025--26 విద్యా సంవత్సరాల్లో మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పదో తరగతి విద్యార్థులను సోమవారం ఘనంగా సత్కరించారు. మండల ర్యాంకులు సాధించిన మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థి సాయి మనోజ్ రెడ్డి, గౌతమి హైస్కూల్ విద్యార్థులు జస్వంత్ కుమార్, రావుల చరణ్‌లకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెండి పతకాలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విద్యార్థులకు వెండి పతకాలు, ప్రశంసాపత్రాలు, రూ.2,500 నగదు బహుమతిని ప్రదానం చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, పద్మశ్రీ గజం అంజయ్య, సత్యం టెక్నో స్కూల్స్ చైర్మన్ గుజ్జ సత్యం,



త్రివేణి సాహితీ సంఘం--కల్పనా ఫౌండేషన్ ప్రతినిధులు తడక యాదగిరి, పట్నం కృష్ణకుమార్, తడక లావణ్య, పట్నం పారిజాత, గుంటి దయానంద్, గజ్జల రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కోయ్యడ రజిత శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ సురపల్లి రాధికా రమేష్, రావుల జంగయ్య, విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# అందోల్ మైసమ్మ బోనాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**- ఆగస్టు 1 నుంచి 3 వరకు ఉత్సవాలు.. ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ**





చౌటుప్పల్, జూలై 20 ( ప్రజా జ్యోతి ): ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని దండు మల్కాపూరం లోని శ్రీ అందోల్ మైసమ్మ దేవస్థానంలో ఆగస్టు 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్న బోనాల ఉత్సవాలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రికలు, గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు.దేవస్థాన చైర్మన్ కంచర్ల అశ్విన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు పబ్బు రాజ్‌గౌడ్, దండుమల్కాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుక్క రవీందర్, ఉపసర్పంచ్ మీసాల నర్సింహ, దేవస్థాన ఈవో సల్వాది మోహన్‌బాబు, ప్రధాన అర్చకులు వల్లూరి శివప్రసాద్, ధర్మకర్తలు, మాజీ ధర్మకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ నాగన్న సంతాప సభ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

**-అరుణోదయ నాగన్నకు ఘన నివాళి.. 25న సంతాప సభ**

**- ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కోశాధికారి పగడాల శివ**

భూదాన్ పోచంపల్లి, జూలై 20 (ప్రజాజ్యోతి): అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, విప్లవ సాంస్కృతిక ఉద్యమ యోధుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభను ఈ నెల 25న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కోశాధికారి పగడాల శివ తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, సాంస్కృతిక రంగ ప్రతినిధులు, విప్లవ కళాకారులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.సోమవారం భూదాన్ పోచంపల్లి పట్టణంలో సంతాప సభకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ, కామ్రేడ్ నాగన్న గత ఐదు దశాబ్దాలుగా పీడిత ప్రజల విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు.అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షుడు, గౌరవాధ్యక్షుడిగా సేవలందించిన నాగన్న తన గానం, కళారూపాల ద్వారా దోపిడీ, పీడన, అసమానతలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం నింపారని కొనియాడారు. చివరి వరకు ప్రజల కోసమే పాట పాడిన అమర విప్లవ కళాయోధునికి నివాళిగా నిర్వహించే సంతాప సభకు అన్ని



వర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు, కొత్త బాబు, రచ్చ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లపురాజు పల్లి లో భూ రీ సర్వే నిర్వహణ



**నాంపల్లి, జులై,20(ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు నాంపల్లి మండలం మల్లాపురాజు పల్లి గ్రామంలో డిప్యూటీ ఎమ్మార్వో వెంకన్న ఆధ్వర్యంలో భూ రీ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో గ్రామాలను రీ సర్వే, సరిహద్దుల నిర్ణయం, రికార్డుల నవీకరణ చేపడుతున్నట్లు తెలిపారు. భూ వివాదాలను అధికారుల దృష్టికి తెస్తే రీ సర్వే చేపడతామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు, రైతులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, రెవెన్యూ సిబ్బంది, రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పసునూరు జడ్పీహెచ్ఎస్‌లో దాతల సేవా స్ఫూర్తి

**- విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ- 1996--97 పదో తరగతి బ్యాచ్ నుంచి బీరువా, మైక్ సెట్ బహూకరణ**

**- విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలని దాతల ఆకాంక్ష**



**నాగారం జూలై 20 ప్రజా జ్యోతి:** నాగారం మండలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, పసునూరులో దాతల సహకారంతో విద్యార్థులందరికీ స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేశారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో పలువురు దాతలు ఉదారంగా 40000రూపాయలు విరాళాలు అందించారు.అలాగే 1996--97 పదో తరగతి పూర్వ విద్యార్థుల బ్యాచ్ రూ.26,000 రూపాయల వ్యయంతో పాఠశాలకు ఒక పెద్ద బీరువా, మైక్ సెట్‌ను బహూకరించింది. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని దాతలు ఆకాంక్షించారు.దాతల సేవలను గుర్తిస్తూ పాఠశాల తరఫున వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యర్ర హరికిషన్, ఉపాధ్యాయులు కే. సైదులు, వై. శివకుమార్, కే. విజయలక్ష్మి, బీ. కళమ్మ, జీ. రాజు, కే. రాములు, డీ. వీరస్వామి, శ్రీదేవి, భాస్కరాచారితో పాటు దాతలు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ కార్డులో పేర్లు ఉన్న ప్రతి ఒక్కరు ఈ కే వై సి తప్పనిసరిగా చేయించుకోవాలి

**తహసీల్దార్ సేకూరి జగన్**




**భువనగిరి,జులై 20, (ప్రజాజ్యోతి):** రేషన్ కార్డు దారులు ఈ,కే,వై,సి,తప్పనిసరిగా చేయించుకోవాలని భువనగిరి మండల తహసీల్దార్ సేకూరి జగన్ కోరారు.ఈ సందర్భంగా భువనగిరి మండల మరియు అర్బన్, ప్రాంతాల్లో ఉన్న రేషన్ డీలర్ లతో తహసీల్దార్ కార్యాలయం లో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తెలంగాణ పౌర సరఫరాల శాఖ,రేషన్ కార్డుదారులకు కీలక సూచన చేసిందని రేషన్ కార్డుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు,నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు,అందించేందుకు ప్రభుత్వం ఇ-కేవైసీ ప్రక్రియను చేపట్టిందని అన్నారు.జులై 31లోపు ఇ-కేవైసీ పూర్తి చేయాలని సూచించిందని తెలిపారు.ఈ గడువులోగా పూర్తి చేయని కుటుంబాలకు భవిష్యత్తులో రాయితీ రేషన్‌తో పాటు ఆహార భద్రతా కార్డు (ఫుడ్ సెక్యూరిటీ కార్డు )ద్వారా అందే ప్రభుత్వ ప్రయోజనాలు నిలిచిపోయే ప్రమాదం ఉందని కావున రేషన్ కార్డులో నమోదైన ప్రతి కుటుంబ సభ్యుడు బయోమెట్రిక్ లేదా ఐరిస్ స్కాన్ ద్వారా ధృవీకరణ పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో భువనగిరి మండల మరియు అర్బన్ రేషన్ డీలర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దేవరంగుల శ్రీను మృతి బాధాకరం

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్**



**నడిగూడెం, జులై 20 ,ప్రజా జ్యోతి:** మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు భవనిర్మాణ కార్మికుడు మేస్త్రి దేవరంగుల శ్రీను మృతి బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు సోమవారం శ్రీను దశదినకర్మలో పాల్గొని అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అందరినీ ఆప్యాయతగా నవ్వుతూ పలకరిస్తూ కలివిడిగా ఉంటూ అకస్మాత్తుగా గుండెపోటుతో శ్రీను మృతి చెందడం దురదృష్టకరమన్నారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు కార్యక్రమంలో వల్లెపు శ్రీను ఉపతల శ్రీను చిన్న తిరుమలి దేవరంగుల రాము పల్లపు కోటేష్ దేవరంగుల మధు గుంజ కోటేష్ సత్యం తదితరులు నివాళులర్పించారు.

## శోభనాద్రిపురం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన ఐఐసిటి డైరెక్టర్, శాంతి స్వరూప్ బట్నాగర్ అవార్డు గ్రహీత డా. దుంబాల శ్రీనివాస్ రెడ్డి






**రామన్నపేట జూలై 20 ( ప్రజా జ్యోతి):** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, శోభనాద్రిపురం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐ ఐ సి టి) డైరెక్టర్, భారతదేశంలో సైన్స్ రంగంలో అత్యున్నత పురస్కారమైన శాంతి స్వరూప్ బట్నాగర్ అవార్డు గ్రహీత, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ దుంబాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాను చదువుకున్న తరగతి గదులను సందర్శించి, “నేను ఈ తరగతి గదిలోనే చదువుకున్నాను. నా విద్యా ప్రయాణం ఈ పాఠశాల నుంచే ప్రారంభమైంది” అంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అలాగే చిన్నప్పుడు ఆసిఫ్‌నగర్ కాలువ వద్ద స్నేహితులతో కలిసి ఆడుకున్న రోజుల్ని స్మరించుకున్నారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, కష్టపడి చదువుకుంటే గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని, లక్ష్య సాధనకు కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఎంతో అవసరమని సూచించారు.పాఠశాలలో అమలవుతున్న బోధనా విధానాలను, ఉపాధ్యాయుల సేవలను పరిశీలించి అభినందించిన డా. దుంబాల శ్రీనివాస్ రెడ్డి పాఠశాల అభివృద్ధి కోసం రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ చౌదరి రూ.10,000, పాఠశాలలో గతంలో పనిచేసిన కొండకింది రామ్ రెడ్డి కుమారుడు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొండకింది అంజి రెడ్డి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు.గ్రామ సర్పంచ్ కంచి మధుసూదన్ మాట్లాడుతూ, తమ గ్రామానికి చెందిన గొప్ప శాస్త్రవేత్త దుంబాల శ్రీనివాస్ రెడ్డి పాఠశాలను సందర్శించడం గ్రామానికి గర్వకారణమని అన్నారు. మరో రెండు నెలల్లో ఈ పాఠశాలలో చదివి వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరితో ఒక మహాసభ నిర్వహించనున్నామని, ఆ కార్యక్రమానికి కూడా హాజరుకావాలని కోరగా, డా. దుంబాల శ్రీనివాస్ రెడ్డి తప్పకుండా హాజరవుతానని, పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టీచర్ కళావతి మేడం ఆ స్కూల్ స్టాఫ్ పరమేశ్వరి, లతీఫ్ భీ, సంధ్య, గీత టీచర్లు, సోషల్ వర్కర్ యెర్ర నరేష్, గ్రామ కార్యదర్శి పవన్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్, అంగన్‌వాడీ టీచర్లు సరిత, ఆశా వర్కర్లు మాధవి, సంతోష, గ్రామ పెద్దలు కొండకింది చంద్రశేఖర్ రెడ్డి, కదారి శ్రీనివాస్, కాళ్యా రవికుమార్, గంగుల రాఘవ రెడ్డి, ముక్కాముల సతీష్, తడూరి సైదులు, గ్రామ యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలు నిర్మిద్దాం.. భూగర్భ జలాలను పెంచుదాం



**హాలియా,జూలై20 ప్రజా జ్యోతి) :** హాలియా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో టైం స్కూల్ లో సోమవారం జల్ సంచయ్ జన్ భాగీదారి కార్యక్రమాన్ని పురస్కరించుకొని జల సంరక్షణ పై అవగాహన సదస్సు విద్యార్థులకు నిర్వహించారు.ఈ సందర్భంగా వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల మట్టాన్ని పెంచేందుకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ కే సైదులు విద్యార్థులకు ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను వివరించి నీటి కుళాయిల లీకేజీలను అరికట్టి నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి జల సంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ రవికుమార్,టైం స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు,విద్యార్థులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి పారిశుధ్య పరిరక్షణే పునాది

### -ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం-సిరిపురంలో మురుగు నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం





**రామన్నపేట జులై 20 (ప్రజా జ్యోతి):**
మండలంలోని సిరిపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యమని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఇటువంటి ఆధునిక మురుగు నీటి శుద్ధి కేంద్రాలు గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామాల్లో వ్యాధుల నివారణకు, ఆరోగ్యకరమైన వాతావరణానికి పారిశుధ్య నిర్వహణ కీలకమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐఆర్ డైరెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి,వెంకట మోహన్,డిఎస్సి డా. రఘునాథ్ రెడ్డి,డిపిఓ శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ ఎ. కిరణ్ కుమార్,డిఎల్పిఓ ప్రతాప్ నాయక్, తహసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి, ఎంపీడీవో ఎ. రాములు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, మండల అధ్యక్షుడు పున్న జగన్మోహన్, సిరిపురం మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు,మాజీ ఎంపీటీసీ బదుగు రమేష్,ఉప సర్పంచ్ మూడుదుడ్ల అనూష రమేష్,మాజీ సర్పంచులు మేక అశోక్ రెడ్డి,మిర్యాల భాస్కర్, వార్డు సభ్యులు జెల్లా సూర్యకల, గాదె శంకరయ్య, పున్న వెంకటేశం, మోటే స్వామి, కంకల అర్చన, కట్ట భాను శ్రీ, శంకరయ్య, మహేష్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# సిరిపురం, తుమ్మలగూడెం గ్రామాలలో ప్రత్యేక అవగాహన సదస్సు

### - నిర్వహించిన మండల న్యాయ సేవ అధికార సంస్థ- హాజరైన లీగల్ సర్వీసెస్ టీమ్



**రామన్నపేట, జూలై 20(ప్రజా జ్యోతి):**
రామన్నపేట మండల పరిధిలోని తుమ్మలగూడెం, సిరిపురం గ్రామాలలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్యానల్ అడ్వకెట్లు కునూరు శ్రీనివాస్, యాదాసు యాదయ్య లు హాజరయ్యారు. తుమ్మల గూడెం గ్రామంలో సర్పంచ్ గర్దాసు విక్రమ్, సిరిపురం గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా అన్ని రంగాలలో ముందు ఉండాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పని సరిగా ఉండాలని అన్నారు. విద్యా వ్యవస్థ వల్లనే ప్రపంచాన్ని మార్చే అవకాశం ఉంటుందనీ, ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. అందరికీ పలు రకాల చట్టాలపై అవగాహన పొందాలని, విద్యా హక్కు చట్టం, బాలకార్మిక నిరోధక చట్టం, బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, లేబర్ చట్టాలు, మాదక ద్రవ్యాలు, అన్ని రకాలుగా ఎలాంటి సమస్య వచ్చిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. పిల్లలకి గాని, పెద్దలకి గాని, వృద్ధులకు గాని ఏ సమస్య ఎదురైన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లలో గానీ, మండల స్థాయిలో ఉన్న న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి గాని తీసుకురావాలని, ఎవరు కూడా అధైర్య పడవద్దని సూచించారు. చెడు దారి పట్టించే ఆలోచనలు పక్కకి నెట్టేసి, ఏమి ఆలోచనలు చేసిన మంచి నిర్ణయాలు తీసుకునే విధంగా ఉండాలని అన్నారు. సమాజం పట్ల మంచి అవగాహనతో ఉండాలన్నారు. సమాజంలో మన హక్కులు, బాధ్యతలు నిర్వహణలో భాగస్వాములు కావాలన్నారు. సిరిపురం ఉప సర్పంచ్ అనూష రమేష్, ఇరు గ్రామాల పంచాయతీ కార్యదర్శి లు వి. నరేందర్, జ్యోతి, జిపిఓ శ్రీనివాస్, లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, గ్రామాల ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బోగారం చేనేత సహకార సంఘం కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**రామన్నపేట జూలై 20 (ప్రజా జ్యోతి):**
రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన బోగారం మిక్స్ చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గం సోమవారం సంఘం కార్యాలయంలో చేనేత జౌళీ శాఖ డిఓ సచిన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వనం కృష్ణయ్య, ఉపాధ్యక్షులు రచ్చ ఆనంద్, కార్యదర్శి గుర్రం లక్ష్మణ్ బాబు, కోశాధికారి రాపోలు సత్యనారాయణ, డైరెక్టర్లు జిల్లా వెంకటేశ్వర్లు, కందగట్ల శ్రీనివాసులు, జెల్ల మల్లేశం, భోగ పుష్పమ్మ, రాపోలు చంద్రకళ ప్రమాణ స్వీకారం చేశారు. వీరిని గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు జెల్ల మార్కండేయ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# యువకులు విద్యార్థులు డ్రగ్స్ బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు

### రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు



**భువనగిరి,రూరల్ 20(ప్రజాజ్యోతి):**
భువనగిరి,మండలం లోని అనంతరం గ్రామం లో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు యువత డ్రగ్స్ మరియు గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లి తమ విలువైన,జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. డ్రగ్స్ సేవించడం అలవాటు అయిన,తరువాత మళ్ళీ డ్రగ్స్ గంజాయి కొరకు యువత విద్యార్థులు చైన్ స్నాచింగ్ లకు ఇతర దొంగతనాలకు,పాల్పడుతు జైలు పాలు అవుతున్నారని తెలిపారు. అదే విధంగా డ్రగ్స్ గంజాయి సేవించి మద్యం మత్తులో తమ ప్రాణాలు కోల్పోవడం తో పాటు ఇతరుల ప్రాణాలను కూడా తీస్తున్నారని అన్నారు. ఈ మహమ్మారి డ్రగ్స్ గంజాయి నుండి యువత విద్యార్థులు దూరం గా ఉండాలని అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు సేవించిన అమ్మిన వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించి జైల్లో వేస్తామని హెచ్చరించారు. అలాగే గ్రామం లో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనబడిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో సబ్ ఇన్స్పెక్టర్ అనిల్,గ్రామ సర్పంచ్ పల్లెపాటి నాగరాణి రాజ లింగం,ఉపసర్పంచ్ వడ్డెబోయిన వెంకటేశం మాజీ ఉపసర్పంచ్,విఠల్ వెంకటేష్ సల్ల పాండు మచ్చ శంకర్ గ్రామ పెద్దలు,యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి





**నూతనకల్ ..జూలై 20 (ప్రజా జ్యోతి):**
గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మండల అభివృద్ధి అధికారి సునీత అన్నారు. సోమవారం మండల పరిధిలోని బక్క హేమ్లా తండా గ్రామపంచాయతీలో అభివృద్ధి ప్రణాళికలో భాగంగా అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత మనందరిపై ఉందని, కావున వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలను సందర్శించి పిల్లలతో మమేకమై ముచ్చటించారు. బాగా చదువుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు కృష్ణ నాయక్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,ఎంపీ ఓ హరి సింగ్, ఏపీవో శ్రీరాములు,లైన్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నార్కట్ పల్లి, రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి

### -మాజీ ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య



నార్కట్ పల్లి, జులై 20 ( ప్రజా జ్యోతి): నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలానికి సుమారుగా ఐదు కిలోమీటర్ల దూరంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉన్న సొంత మండలానికి రోడ్డు పనులు పూర్తి చేయని మంత్రి, ఎమ్మెల్యే, పేరుకే తప్ప చేసిందేమీ లేదని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు చిరుమర్తి యాదయ్య పత్రికా ప్రకటనలో మాట్లాడారు. ఈయి సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నల్గొండ జిల్లాకు అభివృద్ధి చేయడమే కాదు, తన సొంత మండలానికి కూడా అభివృద్ధి చేయాలని మాటలు తప్ప చేసేది ఏమీ లేదని అనడంతో... నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి, దాంతో ఆగకుండా, దౌర్జన్యంగా రూలర్ పోలీస్ స్టేషన్ కి తరలించడంపై కాంగ్రెస్ నాయకులపై మర్మం ఏమిటంటే హెచ్చరించారు. బి ఆర్ ఎస్ కార్యకర్తలతో కలిసి మంత్రి, ఎమ్మెల్యే,స్వగృహంపై ధర్నా నిర్వహిస్తామని చిరుమర్తి యాదయ్య పేర్కొన్నారు.

## ఖరీఫ్‌పై ఎల్‌నినో దెబ్బ

**- జాడ లేని వానలు - 45 శాతం లోటు వర్షపాతం**

**- నాటేసింది 20 శాతమే - పత్తి సాగుచేసినా... ఆశలు అంతంతే**

**నల్గొండ, జులై 20**

ఎల్‌నినో ఖరీఫ్ ఆశలను గల్లంతు చేస్తున్నది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వానా కాలం సాగు ముందుకు సాగడం లేదు. వరి, పత్తి సాగు చేసే పరిస్థితి కనిపించడం లేదు. 45 శాతం లోటు వర్షపాతంతో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. రాబోయే రోజుల్లో తాగునీటికి తీవ్ర సమస్య తప్పదనే ప్రమాద ఘంటికలు వినిపిస్తున్నాయి. కాలంపైనే భారం వేసి ఉన్న కొద్దిపాటి భూగర్భ జలాలతో నాట్లేసుకున్న పొలాలకు నీరందడం లేదు. పత్తి మొక్కలు వడలిపోతున్నాయి. కొద్దిరోజుల్లో వర్షం కురవకపోతే వాటిపై కూడా ఆశలు వదులుకోవలసిందే.. జిల్లాలో 3.50 లక్షలకు పైగా ఎకరాలలో వివిధ పంటలను సాగు చేస్తారని వ్యవసాయశాఖ అంచనా వేస్తే ఇప్పటి వరకు 95,391 ఎకరాల్లో వరి, పత్తి, పప్పుదినుసులు సాగు చేశారు. బావుల ఆధారంగా నార్లు పోసుకున్న వారు 54వేల ఎకరాల్లో నాటు వేశారు. 2,79,000 ఎకరాల్లో సాధారణంగా ప్రతి వర్షాకాలం వరి సాగు జరుగుతుంది. ఈ విస్తీర్ణం మేరకు సాగుకు సన్నద్ధమైన రైతులు వరి నార్లు పోసుకున్నా వర్షాలు లేక నాట్లు వేయడ లేదు. ఇప్పటికే నార్లు ముదిరిపోతున్నాయి. నైరుతి రుతుపవనాల కాలం జూన్ మొదటి నుంచి సెప్టెంబరు చివరి వరకు ఉంటుంది. ఇప్పటికి 50 రోజులు గడవగా 13 రోజులు మాత్రమే అక్కడక్కడ వర్షం కురిసింది. జిల్లాలోని అన్ని మండలాల్లోకూడా వర్షాభావ పరిస్థితులే నెలకొన్నాయి. ఇప్పటి వరకు గడిచిన 50 రోజుల్లో 263 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదుకావలసి ఉండగా కేవలం 145.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. 45శాతం లోటు వర్షపాతం నమోదవడంతో అన్ని మండలాల్లోనూ కరువు పరిస్థితులు నెలకొన్నాయి.అడపాదడపా కురిసిన వర్షాలతో 38,506 ఎకరాల్లో పత్తి విత్తనాలు వేశారు. కొన్ని చోట్ల వర్షాభావపరిస్థితుల కారణంగా విత్తనాలుమొలకెత్తక పోవడంతో మళ్లీ విత్తనాలు పెట్టారు. పెట్టుబడి ఖర్చులు తడిసి మోపడైనా పంట పెరిగే పరిస్థితి కనిపించడం లేదు. బావుల కింద పత్తివేసిన వారు ప్రస్తుతానికి కొందరు బిందు సేద్యం ద్వారా మొక్కలకు నీరందిస్తుంటే కొందరు బిందెల ద్వారా నీరుపోస్తూ వాటిని దక్కించుకుంటున్నారు. వర్షభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఒక్క ఎకరంలోనూ పంట పండే అవకాశం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 4,500 ఎకరాల్లో సాగు కావలసిన మొక్కజొన్నను 2,356 ఎకరాల్లోనే సాగుచేశారు. 510 ఎకరాల్లో కంది, పెసర పంటలు వేశారు. గడిచిన నాలుగు రోజులుగా అల్పపీడన ప్రభావంతో కాస్త మబ్బులు రాగా వర్షాలు కురుస్తాయని ఎదురు చూసిన రైతులకు నిరాశే మిగిలింది. ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకోవడానికి ఆరుతడి పంటలే సాగు చేయాలని, జొన్నలు, చిరుదాన్యాలు, నువ్వులు వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నది.

## బీసీ వర్గాల రాజకీయ సాధికారతకు ఉత్తమ్ దంపతులు కృషి

### -రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్



హుజూర్ నగర్, జూలై 20 (ప్రజా జ్యోతి): బీసీ వర్గాల రాజకీయ సాధికారతకు ఉత్తమ్ దంపతులు కృషి చేస్తున్నారని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పేర్కొన్నారు.సోమవారంపట్టణంలోని ఇందిరా భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసినా ఆరోపణలు ఖండిస్తూపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గెల్లి రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో కోదాడ ఎమ్మెల్యేగా ఉండి ప్రతి పనిలో కమిషన్లు తీసుకున్నది ఎవరో ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. బొల్లం ఇప్పటికైనా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ప్రజల విశ్వాసాన్ని పొందిన నాయకులపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం తగదని అన్నారు. వ్యక్తిగత విమర్శలు కాకుండా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు.సమావేశంలో రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సార్.. ఆలయ నిర్మాణానికి దాతృత్వం చూపండి..


### జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ కు వినతి పత్రం అందజేత

**నెల్లికుదురు, జులై 20,(ప్రజా జ్యోతి):** గ్రామ అభివృద్ధిలో భాగంగా శ్రీ రామాలయ గుడి నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ వినతి పత్రం అందజేశారు. సోమ వారం హుస్సేన్ నాయక్ నివాసంలో వినతి పత్రం అందజేశారు. మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ డాక్టర్ కళాధరాజు, వివేకానంద సంస్కృతి సమితి అధ్యక్షులు బొమ్మిడి వినోద్ రెడ్డి బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు రొయ్యల చంటి, సీనియర్ జర్నలిస్ట్ పోరండ్ల లక్ష్మయ్య, బిజెపి నాయకు లు మడిపె ద్ది గుట్ట య్య ,పోరండ్ల సంపత్ రవితేజ,పోరండ్ల సంపత్ ఈరోజు శ్రీరామగిరి గ్రామం తరపున ఎస్టీ కమిషనర్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది మన విలేజ్ రామ మందిరం గురించి వారికి వినతిపత్రం అందజేయడం జరిగింది అలాగే వాటర్ ప్లాంట్ నిర్మాణం కోసం వారితో మాట్లాడి లెటర్ అందజేయడం జరిగింది వీటి అంశాలపై ఎస్టి కమిషనర్ మెంబర్ కూడా స్పందించడం జరిగింది త్వరలో శ్రీరామగిరికి రామ మందిరము అలాగే వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని మాట ఇవ్వడం కూడా జరిగింది ఈ కార్యక్రమంలో ఆదూరి కళాధర్ రాజుగారు బొమ్మిడి వినోద రెడ్డి పోరాండ్ల గుట్టయ్య పోరండ్ల లక్ష్మయ్య గారు రొయ్యల చంటి పోరాండ్ల రవితేజ పోరాండ్ల సంపత్ జంజీరాల రాజు నేతృత్వంలో గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలో హుస్సేన్ నాయక్ నివాసంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా గుడి నిర్మాణానికి తన వంతు సహాయంగా ప్రభుత్వపరంగా ఎండో మెంట్ ద్వారా నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## గిరిజన బిడ్డల దహార్తి తీర్చడమే లక్ష్యం..

**జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్**

**వస్త్రం తండాలో వాటర్ ప్లాంట్ ప్రారంభం.**




**నెల్లికుదురు, జులై 20,(ప్రజా జ్యోతి):** గిరిజన బిడ్డల దాహార్తి తీర్చుడానికి వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరిగిందని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని వస్రంతండాలో 5 లక్షల నిర్మాణవ్యయం తో నిర్మించిన "హుస్సేన్ నాయక్ "వాటర్ ప్లాంట్ ను గ్రామ సర్పంచ్ మధుకర్ణ తో కలిసి రిబ్బన్ కటింగ్ చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి పార్టీలక తీతంగా సహకరించాలని, గ్రామం అభివృద్ధి చెందాలంటే పరస్పర సహకారం పార్టీలకు అతీతంగా నిధులు మంజూరు చేయడానికి కృషి చేసినట్లయితే మరింత ఆర్థిక సహకారం గ్రామానికి అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా బిజెపి అధ్యక్షు లు వల్లభు వెంకటేశ్వర్లు. బిజెపి యువమోర్చా రాష్ట్ర నాయకులు మదన్ లాల్, జిల్లా కార్యదర్శులు చీకటి మహేష్ గద్దం అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు పర్నె ప్రభాకర్ రెడ్డి, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు నల్లాని పాపారావు,మండల పార్టీ అధ్యక్షు లు చందు రాజ్ కుమార్ కార్యదర్శి రాసయాకిరెడ్డి. జిల్లా ఎస్టీ యువ మోర్చా నాయకులు గుగ్లోత్ సుందర్ బిజెపి నాయకులు గోపి ప్రతాప్ పుల్లయ్య శంకర్ వెంకన్న మల్సూరు బాలాజీ లచ్చిరాం కిషన్ సంతోష్ యాకోబు తదితరులు పాల్గొన్నారు.

